# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 136 గుంటూరు, సోమవారం 26- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# పద్మ అవార్డ్స్



### పద్మ అవార్డులు ప్రకటించిన కేంద్రం..

## 11 మంది తెలుగు వారికి పద్మశ్రీ

**న్యూఢిల్లీ, జనవరి 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఆదివారం నాడు పద్మ అవార్డులను ప్రకటించింది. ఈసారి 5 మందికి పద్మ విభూషన్, 13 మందికి పద్మ భూషన్, 113 మందికి పద్మశ్రీ అవార్డులు బహుకరించనుంది. పద్మశ్రీ వచ్చిన వారిలో 11 మంది తెలుగు వారు ఉన్నారు.

**పద్మశ్రీ వచ్చిన తెలుగు వారు వీరే..**

చంద్రమోళి గద్దమనుగు (తెలంగాణ)
దీపికా రెడ్డి ( తెలంగాణ)
గద్దెబాబు రాజేంద్ర ప్రసాద్ (ఆంధ్రప్రదేశ్)
గరిమెల్ల బాలకృష్ణ ప్రసాద్ (ఆంధ్రప్రదేశ్)
గూడూరు వెంకట్ రావు (తెలంగాణ)
కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ (తెలంగాణ)
కుమారస్వామి తంగరాజ్ (తెలంగాణ)
మాగంటి మురళీమోహన్ (ఆంధ్రప్రదేశ్)
పాల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి (తెలంగాణ)
రామారెడ్డి మామిడి (తెలంగాణ)
వెంపటి కుటుంబ శాస్త్ర (ఆంధ్రప్రదేశ్)

## అభినందనలు తెలిపిన సీఎం, మంత్రి లోకేష్



**అమరావతి, జనవరి 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఈరోజు (ఆదివారం) పద్మ అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఐదుగురికి పద్మ విభూషణ్, 13 మందికి పద్మ భూషణ్, 113 మందికి పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పద్మ అవార్డులపై స్పందించారు. ఈమేరకు ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. పద్మ అవార్డులకు ఎంపికైన వారికి అభినందనలు తెలియజేశారు. ఆ పోస్టులో.. 'పద్మ అవార్డు గ్రహీతలందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. అంకితభావం, నైపుణ్యం ద్వారా వారు తమ రంగాలలో దేశానికి సేవ చేశారు. దేశ పురోగతికి అద్భుతమైన కృషి చేశారు. వారి ప్రయాణాలు దేశం మొత్తానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి' అని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గర్వపడుతోంది: నారా లోకేష్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పద్మశ్రీ అవార్డులపై స్పందించారు. ఈమేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. పద్మశ్రీ అవార్డులకు ఎంపికైన మురళీ మోహన్, వెంపటి కుటుంబ శాస్త్రకి అభినందనలు తెలియజేశారు. ఆ పోస్టులో.. 'పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన మాగంటి మురళీ మోహన్, వెంపటి కుటుంబ శాస్త్ర గారికి హృదయపూర్వక అభినందనలు. భారతీయ సినిమా, ప్రజా జీవితానికి మురళీ మోహన్ దశాబ్దాలుగా చేసిన కృషి అసాధారణమైనది. కూచిపూడిలో కుటుంబ శాస్త్ర అసమానమైన పాండిత్యం మన శాక్ష్మయ కళలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లింది. ఈరోజు వారికి గుర్తింపు దక్కినందుకు ఆంధ్రప్రదేశ్ గర్వపడుతోంది' అని పేర్కొన్నారు.



### శుభాంశు శుక్లాకు

## అశోక చక్ర అవార్డు..

**న్యూఢిల్లీ, జనవరి 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):** భారతదేశ కీర్తిపతాకను అంతరిక్షంలో రెపరె పలాడించిన ఇస్రో వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా కు దేశ అత్యున్నత పీస్‌టైమ్ గ్యాలెంటరీ అవార్డు అశోక చక్రc ను ప్రకటించా రు. దీనికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. ఈనెల 26న ఢిల్లీలో జరుగనున్న గణతంత్ర వేడుకల్లో ఈ అవార్డును శుక్లాకు ప్రదానం చేయనున్నారు. గత ఏడాది జూన్‌లో జరిగిన యాక్సియమ్-4c మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి అడుగుపె ట్టిన తొలి భారతీయుడుగా 40 ఏళ్ల శుభాంశు శుక్లా రికార్డు నెలకొల్పారు. సుమారు 18 రోజులు అక్కడే ఉండి అంతరిక్ష పరిశోధన లకు అవసర మైన కీలక ప్రయోగాలు చేశారు. ఖగోళం లో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాల కు కలిగే నష్టం, మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పనిచే స్తుందనే

2 లో

## త్వరలోనే మూడో ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా భారత్..



**న్యూఢిల్లీ, జనవరి 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):** భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశానికి మూలస్తంభమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రేపు(సోమవారం) జనవరి 26 సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలకు ఘనంగా నివాళు లర్పించారు రాష్ట్రపతి. దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ హోదా, గతం, వర్తమానం, భవిష్యత్తులో దేశ దిశానిర్దేశాన్ని చాటిచెప్పే అమూల్యమైన సందర్భం ఇదని రాష్ట్రపతి అన్నారు. ప్రపంచంలో పలుచోట్ల అనిశ్చిత పరిస్థితి ఉన్నప్పటికీ భారతదేశం త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని చెప్పారు. సోమవారం నాడు దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్నిజరుపుకోనున్న నేపథ్యంలో రాష్ట్రపతి ఆదివారం నాడు దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశ ప్రజాస్వామ్య జర్నీని వివరిస్తూ, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశానికి మూలస్తంభమని, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలు భారత రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ నిబంధనల ద్వారా పటిష్టమైన జాతీయ స్ఫూర్తిని, దేశ సమైక్యతను రాజ్యాంగ నిర్మాతలు పాదుకొలిపారని చెప్పారు. బలమైన స్వాతంత్రోద్యమంతో 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చిందని,

2 లో

### కిడ్నీ బాధితులకు కూడా

## ఉచితంగా ఆ సేవలు

**జనవరి 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):** కిడ్నీ రోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మారుమూల ప్రాంతాల్లో నివసించే వారికి కూడా డయాలసిస్ సేవలు అందుబాటులోకి తీసుకురాబోతోంది. ఈ మేరకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ ఒక కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలోని సెకండరీ ఆసుపత్రులలో త్వరలోనే మరో 13 డయాలసిన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు.



ఈ 13 కొత్త డయాలసిస్ కేంద్రాలలో రెండు కేంద్రాలను ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రులలో

2 లో

## మా జోలికి వస్తే ఊరుకోం..

**కృష్ణాజిల్లా, జనవరి 25:** మాజీ మంత్రులు పేర్ని నాని, జోగి రమేశ్‌పై ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ స్వలాభం కోసం గోడలు దూకే వ్యక్తి పేర్ని నాని అని విమర్శించారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వ్యక్తి ఆయనే అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు స్థాయికి సరిపోని వ్యక్తి పేర్ని నాని అని ఎద్దేవా చేశారు. బందరు పోర్టును అమ్మేసిన వ్యక్తి కూడా ఆయనేనని విమర్శలు చేశారు. (స్టీట్ ఫీల్డ్ పేరుతో దొంగ పట్టాలు ఇచ్చి రెవెన్యూ అధికారులు రోడ్డున పడటానికి కారణం పేర్ని నాని కాదా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. బందరు పోర్టు పేరుతో రాజకీయ డ్రామాలు..



కట్టుకున్న భార్యనే తన అనినీతి వ్యాపారంతో రోడ్డున పడేసిన వ్యక్తి పేర్ని నాని అని ధ్వజమెత్తారు. ఆయన చేసిన ప్రతి పాపం కౌంట్ అయిందని.. అందుకే వైసీపీ 151 నుంచి 11 సీట్లకు పరిమితమైందనే విషయాన్ని ఆయన మరవద్దని హితవు పలికారు. రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబును విమర్శించే అర్హత పేర్ని నానికి లేదని విమర్శించారు. నాడు బందరు పోర్టు పేరుతో రాజకీయ

2 లో

## అనంత జలసిరికి ప్రధాని మోదీ ప్రశంస:




**అమరావతి, జనవరి 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన 130వ cమన్ కీ బాత్c కార్యక్రమంలో అనంతపురం జిల్లాలో చేపట్టిన జలసంరక్షణ చర్యలను ప్రశంసించడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ cమన్ కీ బాత్c ప్రసంగంలో అనంతపురం జిల్లా నీటి కథనాన్ని ప్రస్తావించడం రా(ష్టానికి గర్వకారణంగా నిలిచింది. ఏపీలోని రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా కరువుకు నిలయంగా భావించే అనంతపురం జిల్లాలో ప్రజలు, ప్రభుత్వం కలిసి చేపట్టిన జలసంరక్షణ చర్యలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి అనంతపురం ప్రజలు నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి స్వచ్ఛందంగా ముందుకు రావడం స్ఫూర్తిదాయకమని ప్రధాని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో ఆ ప్రాంతంలో 10కి పైగా పురాతన జలాశయాలను పునరుద్ధరించినట్లు వెల్లడించారు. జలవనరుల సంరక్షణతో పాటు, ఆయా ప్రాంతాల్లో 7 వేలకు పైగా మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించడాన్ని ప్రధాని అభినందించారు.

సీఎం చంద్రబాబు స్పందన..

ప్రధాని ప్రసంగంపై ఎక్స్ (ట్విట్టర్)

2 లో

## మురళీమోహన్‌కు పద్మశ్రీ అవార్డు



**రాజమహేంద్రవరం, జనవరి 25** ప్రముఖ సినీ నటుడు, రాజ మండ్రి మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్‌కు పద్మశ్రీ అవార్డు లభిం చింది. కేంద్ర ప్రభుత్వం ఆదివారం ఈ అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే. నటుడిగా, నిర్మాతగా ఆయన 60 ఏళ్ల కృషిలో

2 లో

# త్వరలోనే మూడో ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా భారత్..

స్వతంత్ర దేశ పౌరులుగా మన భవిష్యత్తును మనమే నిర్దేశించుకునే హక్కు పొందామని, 1950 జనవరి 26 నుంచి మన గణతంత్ర దేశాన్ని రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన దిశగా ముందుకు తీసుకువెళ్తున్నామని అన్నారు.

నారీశక్తి ప్రాధాన్యతను ద్రౌపది ముర్ము ప్రముఖంగా ప్రస్తావిస్తూ.. వికసిత్ భారత్ నిర్మాణంలో నారీశక్తి కీలకమని అన్నారు. సంప్రదాయ స్టీరియోటైప్‌ను బ్రేక్ చేస్తూ మహిళలు ముందుకు దూసుకెళ్తున్నారని, దేశాభివృద్ధిలో చురుకుగా పాల్గొంటున్నారని ప్రశంసించారు. వ్యవసాయ రంగం నుంచి అంతరిక్షం వరకూ, స్వయం ఉపాధి నుంచి సాయుధ బలగాల వరకూ మహిళలు ప్రతిరంగంలోనూ తమదైన బలమైన ముద్రను చాటుతున్నారని అన్నారు. గత ఏడాది నవంబర్‌లో ఐసీసీ మహిళా క్రికెట్ వరల్డ్ కప్‌ను, బ్లయిండ్ ఉమన్ టీ-20 వరల్డ్ కప్‌ను మన ఆడకూతుళ్లు సొంతం చేసుకున్నారని అన్నారు. గత ఏడాది చెస్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కూడా ఇద్దరు భారతీయ మహిళల మధ్యే జరిగిందని గుర్తు చేశారు. తిరుగులేని ఆర్థిక శక్తిగా.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వంపై రాష్ట్రపతి ప్రశంసలు కురిపించారు. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య అంతరాన్ని తగ్గించగలిగిందని అన్నారు. ప్రపంచంలో పలుచోట్ల అనిశ్చిత పరిస్థితి ఉన్నప్పటికీ భారతదేశం త్వరలోనే మూడో అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని చెప్పారు. జీఎస్‌టీ అమలు, ఒన్ నేషన్-వన్ మార్కెట్ వంటి నిర్ణయాలను ప్రశంసించారు. ఇటీవల తీసుకున్న నిర్ణయాలతో జీఎస్‌టీ సిస్టమ్ మరింత సమర్ధవంతంగా దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయగలిగిందన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో భారత సైన్యం సాధించిన విజయాన్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రశంసించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రశిబిరాలను వ్యూహాత్మకంగా సైన్యం ధ్వంసం చేసిందని, రక్షణ రంగంలో ఆత్మనిర్భరత (స్వయం సమృద్ధిని)కు ఆపరేషన్ సిందూర్ నిదర్శనమని కొనియాడారు.

# కిడ్నీ బాధితులకు కూడా ఉచితంగా ఆ సేవలు

ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి సత్యకుమార్ ప్రకటించారు. అక్కడ రోగులకు త్వరలోనే డయాలసిస్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. మిగిలిన 11 కేంద్రాలు ఏప్రిల్ నాటికి సిద్ధమవుతాయని మంత్రి వెల్లడించారు. గతంలో ప్రకటించిన వాటితో పాటు తాజాగా మంజూరైన ఐదు కేంద్రాలను కలిపి సెకండరీ ఆసుపత్రులలో మొత్తం 13 డయాలసిస్ కేంద్రాలు రానున్నాయని పేర్కొన్నారు.

ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తుల మేరకు ఐదు కొత్త డయాలసిస్ కేంద్రాలకు అనుమతి లభించిందని మంత్రి ప్రకటించారు. ఈ కేంద్రాలను తిరుపతి జిల్లాలోని రైల్వే కోడూరు, ప్రకాశం జిల్లాలోని కొండపి, తూర్పు గోదావరి జిల్లాలోని కొవ్వూరు, కడప జిల్లాలోని మైదుకూరు, ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ ఆసుపత్రులలో ఏర్పాటు చేయనున్నారు.

శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వీటి గురించి వివరాలు వెల్లడించారు. ఈ కొత్త డయాలసిస్ కేంద్రాలను ‘ప్రధాన మంత్రి నేషనల్ డయాలసిస్’ ప్రోగ్రామ్ కింద మంజూరు చేశారని మంత్రి తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం, చిత్తూరు జిల్లాలోని పిలేరు, నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి, ప్రకాశం జిల్లాలోని అద్దంకి, నంద్యాల జిల్లాలోని సున్నిపెంట, కడప జిల్లాలోని జమ్మలమడుగు ఆసుపత్రులలో డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ ప్రస్తుతం టెండర్ దశలో ఉందని ఆయన పేర్కొన్నారు. విజయనగరం జిల్లాలోని ఎస్. కోట, పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతంపేటలోని ఏజెన్సీ ప్రాంత ఆసుపత్రులలో రెండు డయాలసిస్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నామని, మూత్రపిండాల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు త్వరలోనే సేవలు ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. ప్రతి డయాలసిస్ కేంద్రంలో సుమారు రూ. 85 లక్షల విలువైన పరికరాలు ఉంటాయి. మొత్తం 13 కేంద్రాల ఏర్పాటుకు రూ. 11.05 కోట్ల ఖర్చు అవుతుంది. ప్రతి కేంద్రంలో ఐదు డయాలసిస్ యంత్రాలు ఉంటాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏర్పాటు చేసిన 12 డయాలసిస్ కేంద్రాలలో ఇప్పటికే రోగులకు సేవలు అందుతున్నాయని మంత్రి తెలిపారు. మరో 13 కేంద్రాలు త్వరలో అందుబాటులోకి వస్తే, ప్రభుత్వ 19 నెలల పాలనలో మొత్తం 25 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దీని వల్ల వేలాది మంది రోగులకు ఉచిత డయాలసిస్ సేవలు చేరువ అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రైవేట్ ఆసుపత్రులలో ఒక్కో డయాలసిస్‌కు సుమారు 3 నుంచి 4 వు రూపాయల వరకు ఖర్చు అవుతుంది. నెలకు కనీసం పదిసార్లు డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితుల్లో సామాన్యులకు అది ఆర్థిక భారంగా మారుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం.. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 2,047 కేంద్రాల ద్వారా ఉచిత డయాలసిస్ సేవలు అందిస్తోంది.


# భారతదేశ తలరాతను మార్చే శక్తి రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కు ఓటు హక్కు ఐ హెచ్ఆర్ఎఫ్





**క్రైమ్ కౌంటర్ న్యూస్ : కొలిమిగుండ్ల**కొలిమిగుండ్ల పట్టణంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఐ హెచ్ఆర్ఎఫ్ సంస్థ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్ కె .కంబగిరి స్వామి గారి ఆధ్వర్యంలో ఆదివారం ఓటర్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు భారతదేశ పౌరులకు జాతీయ ఓటర్ల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును భారత దేశ పౌరులు సద్వినియోగం చేసుకోవాలని పాలకులను ప్రజాప్రతినిధులను ప్రజాస్వామ్యాన్ని నిర్మించాలంటే ఓటు హక్కుతోనే సాధ్యమవుతుందని ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూల స్తంభం మన దేశ సాదదానికి అదే ఆధారం ప్రతి ఓటు విలువైనది ప్రతి ఓటు హక్కును వినియోగించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని 18 సంవత్సరాలు ఉన్న ప్రతి పౌరుడు ఓటు హక్కు అనే ఆయుధాన్ని సమాజానికి అవసరమైన సమాజ అభివృద్ధి సంక్షేమానికి కావాల్సిన నాయకులను ఓటు హక్కు తో ఎన్నుకోవాలని ప్రజా ప్రతినిధులు ప్రజాస్వామ్య అభివృద్ధి చేయకపోతే వారిని ఆ పదవి నుండి తొలగించాలన్న వారిని పదవిలో కొనసాగించాలన్న ఓటు హక్కుతోనే సాధ్యమవుతుందన్నారు కార్యక్రమంలో ఐ హెచ్ఆర్ఎఫ్ నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ శ్రీనివాసులు ఐ హెచ్ఆర్ఎఫ్ వాలంటరీస్ సభ్యులు పాల్గొన్నారు

# బహిరంగ ప్రదేశాలలో మద్యపానం పై ప్రత్యేక దృష్టి: ఎస్పీ హర్షవర్ధన్ రాజు



**ఒంగోలు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ప్రజల భద్రత, పరిసరాల పరిశుభ్రతతో పాటు నేరాల నియంత్రణ లక్ష్యంగా ప్రకాశం జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనాన్ని అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రక్రియను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. బహిరంగ మద్యం సేవనంతో జరిగే రోడ్డు ప్రమాదాలు, అకతాయిల అల్లర్లు, చిన్నపాటి ఘర్షణలు, మహిళలు మరియు వృద్ధులకు కలిగే ఇబ్బందులను నివారించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని ఎస్పీ స్పష్టం చేశారు. బహిరంగ మద్యం సేవనానికి అడ్డాగా మారిన ప్రదేశాలను గుర్తించి, వాటిని శుభ్రం చేసే కార్యక్రమాన్ని పోలీసులు స్వయంగా చేపడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో మద్యం సేవించే వ్యక్తులను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా చేసి, గ్రామాలు-పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యతను వారికి గుర్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన 231 ప్రదేశాలను గుర్తించగా, వాటిలో 193 ప్రదేశాలను ఇప్పటికే శుభ్రం చేశారు. అలాగే మార్కాపురం డివిజన్ పరిధిలో 313 ప్రదేశాలు గుర్తించగా, 304 ప్రదేశాలను శుభ్రపరిచినట్లు పోలీసులు వెల్లడించారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా శుభ్రత కార్యక్రమం కొనసాగుతోందన్నారు. పోలీసు సిబ్బంది స్వయంగా పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా మార్చడం ద్వారా అక్కడ మళ్లీ అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నియంత్రించవచ్చని, పరిశుభ్రతతో నేరాలకు అవకాశం తగ్గి సమాజంలో శాంతియుత వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ప్రజల భద్రతకు భంగం కలిగించే ఏ చర్యనైనా సహించబోమని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిని గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు. స్మార్ట్ ఫోన్ ద్వారా వీడియో రికార్డు చేసి పోలీస్ శాఖ వాట్సాప్ నెంబర్ 9121102266 కు పంపవచ్చని లేదా 112 కు కాల్ చేయవచ్చని సూచించారు. ప్రజలు అందించే సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

# శుభాంశు శుక్లాకు అశోక చక్ర అవార్డు..

అంశాలపై ఒక వీడియాను చిత్రీక రించ డం, అంతిరక్షంలో మానవ వ్యోమగాముల పరిస్థితిపై అధ్యయనం వంటివి చేశారు. దీంతో అంతరిక్ష పరిశోధనలో చూపిన అసమాన ధైర్యసాహ సాలకు గాను ‘అశోక చక్ర’ అవార్డుకు ఆయనను ఎంపిక చేశారు.

అంతరిక్షంలో సాధించిన విజయాలతోపాటు అత్యంత అనుభవజ్ఞుడైన ఫైటర్ పైలట్ క్రెడిట్ కూడా శుక్లాకు ఉంది. 2,000 గంటల ఫ్లైయింగ్ ఎక్స్‌పీరియన్స్ ఆయనకు ఉంది. ఎస్‌యూ-30 ఎంకేఐ, మిగ్-21, మిగ్-29, జాగ్వార్, హాక్, డోర్నియర్ వంటి ఎయిర్‌క్రాఫ్ట్‌లను ఆయన నడిపారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి వెళ్లినప్పుడు ఇస్రో కోసం ఏడు ప్రయోగాలు చేయడంతోపాటు 60 శాక్ష్మయ పరిశోధనలకు సపోర్ట్ ఇచ్చారు. ఈ ప్రయోగాల ఫలితాలు భారత్ సొంతంగా 2027 లో చేపట్టనున్న గగనయాన్ ప్రయో గం విజయవంతానికి ఉపకరిస్తాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నా రు. ముగ్గురికి ‘కీర్తి చక్ర’

అశోక చక్రతో పాటు 3 కీర్తి చక్ర అవార్డులు, 13 మందికి శౌర్య చక్ర, ఒకరికి బార్ టు సేన పతకం, 44 మందికి సేన, ఆరుగురికి నౌ సేన, ఇద్దరికి వాయిసేన పతకాలకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. మేజర్ అర్ష్‌దీప్ సింగ్, నాయబ్ సుబేదార్ డోలేశ్వర్ సుబ్బా, గ్రూప్ కెప్టెన్ ప్రసాంత్ బాలకృష్ణన్ నాయర్‌లకు ‘కీర్తి చక్ర’ పురస్కారాలు లభించాయి.

# మురళీమోహన్‌కు పద్మశ్రీ అవార్డు

350 కంటే అధి కంగా సినిమాలు చేశారు. అంతేకాక ఆ రో గ్యం, విద్యారంగాల్లో సేవలను విస్తరించా రు. ఈ నేపథ్యంలో ఆయననకు పద్మశ్రీ అ వార్డు లభించింది 2014-19 మధ్య రాజ మండ్రి నుంచి తెలుగుదేశం పార్టీ ఎంపీగా బాధ్యతలు నిర్వహించిన సంగతి తెలిసిందే. సినీ నటుడిగా తెలుగు ప్రజలకు సుపరిచరిస్తుడైన మురళీమోహన్ రాజమహేంద్ర వరం పార్లమెంటరీ ప్రజలకు ఎంపీగా బాగా తెలిసిన నేత. ఆయన ఈప్రాంత ప్రజలతో చాలా సన్నిహితంగా ఉండేవారు. మురళీ మోహన్‌కు పద్మశ్రీ లభించడం పట్ల ఈ ప్రాంత ప్రజలు చాలా సంతోషిస్తున్నారు. ఆ యన ఎంపీగా సైన్స్ మ్యూజియం ఏర్పాటు కు కృషి చేశారు. ఇంకా ఈ ప్రాంత గుర్తింపు కోసం ఎంపీగా ఆయన పలు సేవలు అంది ంచిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదు.

# అనంత జలసిరికి ప్రధాని మోదీ ప్రశంస:

వేదికగా స్పందించిన సీఎం చంద్రబాబు, రాష్ట్ర పురోగతిలో జలసంరక్షణ చర్యలను వివరించారు. ఈ ఏడాది మొదటి ‘మన్ కీ బాత్’ లోనే అనంతపురం ప్రజల శ్రమను గుర్తించినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ‘స్వర్ణ ఆంధ్ర విజన్ - 2047’ లోని 10 సూత్రాలలో నీటి భద్రత అత్యంత కీలకమైనదని సీఎం పేర్కొన్నారు. సంప్రదాయ నీటి నిర్వహణ పద్ధతులకు ఆధునిక సాంకేతికతను జోడించి జలవనరులను కాపాడుతున్నామని సీఎం వివరించారు. ప్రధాని మాటలు ఆంధ్రప్రదేశ్‌లో నీటి భద్రతా మిషన్‌కు మరింత మరింత ప్రోత్సాహం కలిగిస్తోందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మా జోలికి వస్తే ఊరుకోం..

డ్రామాలు ఆడిన వ్యక్తి ఆయన కాదా...? అని నిలదీశారు. రాజకీయ సన్యాసం చేస్తానని చెప్పి సిగ్గు లేకుండా రాజకీయాలు చేస్తున్న వ్యక్తి పేర్ని నానినేనని ఎద్దేవా చేశారు. 2024 ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని తెలిసి పారిపోయిన వ్యక్తి కూడా ఆయనేనని దెప్పిపొడిచారు. పేర్ని నానీని ప్రజలు ఛీకొడుతున్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర హితవు పలికారు.

జోగి రమేశ్‌పై మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం

మాజీ మంత్రి జోగి రమేశ్‌పై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే సీఎం చంద్రబాబు ఇంటిపైకి రా... తమ తడాఖా చూపిస్తామని హెచ్చరించారు. దొంగ సారా అమ్మి తప్పు చేశాననే భయం జోగి రమేశ్‌లో ఇసుమంత కూడా లేదని ఎద్దేవా చేశారు. బెయిల్‌పై విడుదలై నానా యాగీ చేస్తావా..!? అని ధ్వజమెత్తారు. అనుమతులు లేకుండా ర్యాలీలు చేస్తామని ఓ సీనియర్ పోలీస్ అధికారిని వేలు పెట్టి బెదిరిస్తావా..? అని ఆగ్రహించారు. ఆయన చేసింది మహా పాపమని విమర్శించారు. ప్రజలు కోరుకున్న మంచి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తే తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయ్యాననే భయం కూడా లేకుండా అరాచకాలకు జోగి రమేశ్ పాల్పడుతున్నాడని మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# క్యాన్సర్ పై యుద్ధభేరి.. నోరి

విజయవాడ, జనవరి 25 దేశంలో నానాటికీ విశ్వరూపం దాలుస్తున్న క్యాన్సర్ మహమ్మారిపై యుద్ధభేరిని మోగించి.. దాన్ని ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి రెండు తెలుగు రా(ష్టాల ప్రభుత్వాలకూ మార్గనిర్దేశం చేస్తున్న ప్రపంచ ప్రఖ్యాత రేడియేషన్ ఆంకాలజిస్ట్.. డాక్టర్ నోరి దత్తాత్రేయుడు! జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎందరో నేతలకు ఆత్మీయ వైద్యుడైన ఆయన.. కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం మంటాడ గ్రామంలో జన్మించారు. ప్రాథమిక విద్య స్థానికంగా పూర్తి చేసిన ఆయన.. మచిలీపట్నంలోని ఆంధ్రా జాతీయ కళాశాల(నేషనల్ కాలేజీ)లో పీయూసీ, కర్నూలు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదివారు. ఆ తర్వాత ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎండీ పూర్తి చేశారు. ఐదు దశాబ్దాలుగా ప్రముఖ ఆంకాలజిస్టగా విశిష్ట సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం అమెరికాలోని టాప్ 5 క్యాన్సర్ వైద్య నిపుణులలో ఆయన ఒకరు. 9రకాల క్యాన్సర్‌లకు చికిత్సలు అందిస్తున్న వైద్యుడిగా ప్రసిద్ధి పొందారు. భారత్‌తో పాటు అనేక దేశాల్లో క్యాన్సర్ చికిత్సా కేంద్రాలను స్థాపించడానికి కృషి చేశారు. ప్రస్తుతం అమెరికాలో నివాసం ఉంటున్న ఆయన.. అప్పుడప్పుడూ తన స్వగ్రామాన్ని సందర్శిస్తుంటారు. దత్తాత్రేయుడు సతీమణి సుభద్ర కూడా డాక్టర్. వీరికి ఇద్దరు సంతానం. వైద్యరంగంలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన ‘మంటాడ టూ మ్యాన్‌హ్యాటన్ ’ అనే పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకాన్ని నిరుడు మార్చిలో విజయవాడలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. క్యాన్సర్ చికిత్సకు సంబంధించి విశేష సేవలందిస్తున్న డాక్టర్ నోరి దత్తాత్రేయుడి కృషిని గుర్తించి.. కేంద్ర ప్రభుత్వం ఆయనకు 2015లో పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది.

## బి.ఎల్.ఓ కుంభ శిరీషకు ఉత్తమ అవార్డు




**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి** అనుబ్రోలు వారి పాలెం గ్రామంలోని పోలింగ్ కేంద్రం నెం.296లో బూత్ లెవల్ ఆఫీసర్ (బి.ఎల్.ఓ)గా విధులు నిర్వహిస్తున్న కుంభ శిరీష ఉత్తమ సేవలకుగాను ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం అమరావతిలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ విజయానంద చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు.ఎన్నికల విధుల్లో బాధ్యతాయుతంగా, నిబద్ధతతో సేవలందించినందుకుగాను ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సుబ్బారెడ్డి, రెవెన్యూ అధికారులు కుంభ శిరీషను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత సేవలు అందించాలని ఆకాంక్షించారు. సందర్భంగా ఎమ్మార్వో సుబ్బారెడ్డి, రెవెన్యూ అధికారులు కుంభ శిరీషను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకం: జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు



**ఒంగోలు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా పోలీస్ గ్రౌండ్‌లో ప్రకాశం జిల్లా పోలీసులు "ఓటర్స్ డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైందని, ప్రతి ఓటరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. 1950 జనవరి 25న భారత ఎన్నికల కమిషన్ ఏర్పాటు అయిన సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, 18 ఏళ్లు నిండిన యువతను ఓటరుగా నమోదు చేసి ప్రజాస్వామ్యంలో భాగస్వాములను చేయడమే దీని ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఓటు ద్వారా దేశాన్ని పరిపాలించే నాయకులను ఎన్నుకునే శక్తి ప్రజలకు ఉందన్నారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బందితో స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలను కాపాడుతూ ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు, దర్శి డిఎస్పీలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ హర్షిణీలో ఎమ్మెల్యే సాంబన్నకు శుభాకాంక్షలు




**మార్టూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్**అభివృద్ధి ప్రదాత, ప్రగతి బాటలో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ హర్షిణీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులు వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు. మార్టూరు కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 600 మందికి పైగా విద్యార్థులు పాల్గొని ప్రత్యేక ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు "ప్రగతి బాటసారి సాంబన్నకు జయహో× జయహో సాంబన్న" అంటూ నినాదాలు చేస్తూ ఎమ్మెల్యేకు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజా సేవలో నిరంతరం ముందుండే ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉన్నత పదవులు అధిరోహించాలని విద్యార్థులు ఆకాంక్షించారు. విద్యా రంగానికి ఎమ్మెల్యే అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా ఆయన సేవలు కొనసాగాలని శ్రీ హర్షిణీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ గడ్డం ఆంజనేయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యాసంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రెండ్ సెట్టర్ ఎమ్మెల్యే సాంబన్న- పర్చూరు అభివృద్ధికి చిరునామా

**క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ (స్పెషల్ గ్రౌండ్ రిపోర్టర్)** రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు (సాంబన్న) జన్మదినోత్సవాన్ని నియోజకవర్గం అంతటా అభివృద్ధి, సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సేవ, ప్రేమ, సంక్షేమం అనే విలువలను రాజకీయ ఆయుధాలుగా మలుచుకుని ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడిగా సాంబన్న గుర్తింపు పొందారు.

రైతులకు రక్షణదాతగా, పేదలకు ఆరోగ్య భరోసాగా, యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఎమ్మెల్యే ఏలూరి, తన సేవలతో పర్చూరు నియోజకవర్గ అభివృద్ధికి కొత్త దిశను చూపిస్తున్నారు. సీఎం సహాయ నిధి ద్వారా పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ఇప్పటివరకు 1490 మందికి రూ. 12.52 కోట్ల వైద్య సహాయం అందించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎల్ఓసీల ద్వారా ఆసుపత్రుల్లో చికిత్స అందేలా చురుకైన చర్యలు చేపట్టారు.గ్రామాల అభివృద్ధిలో భాగంగా గత ఏడాదిన్నర కాలంలో రూ. 72.25 కోట్ల వ్యయంతో 111 కిలోమీటర్ల సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీ పనులు పూర్తి చేశారు. వైసీపీ పాలనలో దెబ్బతిన్న ఆర్ బీ, తారు రహదారులకు కొత్త రూపు తీసుకొచ్చి రూ. 66 కోట్లకుపైగా వ్యయంతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టారు.జల్ జీవన్ మిషన్ కింద రూ. 41.56 కోట్లతో ప్రతి ఇంటికి తాగునీరు అందేలా పైపులైన్‌లు, ఫిల్టర్ బెడ్స్ ఆధునీకరణ పూర్తయ్యాయి. రైతుల కోసం కాలువల ఆధునీకరణ, వరద కాలువల అభివృద్ధి, నల్లబర్లీ పొగాకు కొనుగోలులో మార్క్‌ఫెడ్ ద్వారా రూ. 149 కోట్ల చెల్లింపులు రైతుల ఖాతాలకు జమయ్యాయి. గోకుల షెడ్స్, మినీ ట్రాక్టర్లు, ఆధునిక వ్యవసాయ పరికరాలతో వ్యవసాయ రంగానికి ఊతమిచ్చారు.


మహిళా సాధికారతలో భాగంగా 6890 స్వయం సహాయక సంఘాలకు రూ. 514 కోట్ల రుణాలు అందించారు. పాఠశాలలు, హాస్టల్‌లు, అంగన్వాడీ కేంద్రాలు,



విలేజ్ హెల్త్ సెంటర్ల అభివృద్ధికి కోట్ల రూపాయలు వెచ్చించారు. యువత కోసం జిమ్‌లు, విద్యార్థులకు సైకిళ్లు, అన్న క్యాంటీన్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టారు.

24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండే క్యాంప్ కార్యాలయం ద్వారా నిరంతర సేవలు అందిస్తూ, అభివృద్ధి-సంక్షేమమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న సాంబన్న పాలన పర్చూరు నియోజకవర్గానికి ఆదర్శంగా నిలుస్తోంది. ఆయన జన్మదినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామాన జరుగుతున్న వేడుకలు ప్రజల అభిమానానికి నిదర్శనంగా మారాయి.

## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** గుంటూరులో జరిగిన మస్తాన్ వలి కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను



ఆశీర్వదించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ కార్యక్రమంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ , పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ జానీ బాషా , పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ నూర్జహాన్ జహీర్ ఖాన్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పెట్టేలాంటి శ్రీధర్ నే పక్కన పెడితే తెలుగుదేశం పార్టీకే నష్టం



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** అందరి బంధువు లాగా ఆదుకునే వాడు కొమ్మాలపాటి శ్రీధర్ . అందరి బంధువుల ఆదుకునేవాడిలా తెలుగుదేశం పార్టీ మాజీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ ప్రజలలో స్థానం సంపాదించుకున్నారు . ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో ఆయనకు ఏ పదవి లేకపోవడంతో కార్యకర్తల్లో అల్లకల్లోలం, గందరగోళం, అయోమయం నెలకొంది . అందరు కష్టాలు తెలుసుకునేవాడిలా ఆదుకునే బంధువుల జిల్లాలో పేరు సంపాదించుకున్నారు . ఎవరికైనా అవసరం అయితే శ్రీధర్ ఆర్థికంగా ఆదుకుంటాడు ఇప్పుడు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎక్కడికి పోవాలో అర్థం కాక జుట్టు పీక్కుంటున్నారు కార్యకర్తల్లో ఒక ఇంత అలజడి భయం మొదలైంది . వేల మందికి అన్నం పెట్టే కొమ్మాలపాటి శ్రీధర్ లాంటి వాడిని పక్కనపెట్టి తెలుగుదేశం పార్టీ తప్పు చేస్తుందని కార్యకర్తలు వాపోతున్నారు . ప్రస్తుతానికి కొమ్మాలపాటి తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతగా ఉన్న ఏ పదవి లేకపోవడం కార్యకర్తలకు మింగుడు పడట్లేదు. వెంటనే తెలుగుదేశం పార్టీ అధిష్టానం చంద్రబాబు, లోకేష్ బాబు కొమ్మలపాటి శ్రీధర్ కి ఎమ్మెల్సీ ఇచ్చిందాకా మంచి పదవి ఇచ్చి గౌరవించాలని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు సీనియర్ నాయకులు ప్రజల సైతం అంటున్నారు . కొమ్మలపాటి లేకపోతే పార్టీకి నష్టమని తెలియజేస్తున్నారు .

## ఎంపీలు టీడీపీ శ్రేణులతో మమేకమవ్వాలి.. మంత్రి లోకేశ్ దిశానిర్దేశం.

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరావతి, జనవరి25 : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి, నారా లోకేశ్ టీడీపీ ఎంపీలతో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. దాదాపు గంట పాటు ఎంపీలతో లోకేశ్ విడిగా భేటీ అయ్యారు. మంత్రులతో పాటు ఎంపీలు పార్టీ కేంద్ర కార్యాలయానికి తప్పనిసరిగా రావాలని హుకుం జారీ చేశారు. రాష్ట్ర మంత్రితో సమన్వయం చేసుకునేలా ప్రతీ ఎంపీకి కొన్ని శాఖలు అప్పగించామని స్పష్టం చేశారు. సంబంధిత శాఖా మంత్రి పార్టీ కార్యాలయానికి వచ్చినప్పుడు ఆ మంత్రి శాఖలు కేంద్రంతో సమన్వయం చేసే ఎంపీ కూడా రావాలని సూచించారు. ప్రజాదర్బార్?లో ఇద్దరూ పాల్గొనటంతో పాటు శాఖాపరమైన అంశాలపై కేంద్రంతో సమన్వయం కోసం ఇద్దరూ చర్చించుకోవాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. రెండు సెషన్స్ కింద బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నందున మొదటి సెషన్ తర్వాత వచ్చే విరామం సమయంలో ప్రతీ ఎంపీతో వన్ టు వన్?గా విషయాలపై మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం వద్ద పెండింగ్?లోని ప్రతీ రాష్ట్ర సమస్యపై ఎంపీలు అప్?డేట్?గా ఉండాలని సూచించారు.నియోజకవర్గాల్లో కార్యకర్తలు, ఎమ్మెల్యేల మధ్య బంధం మరింత బలపడేలా ఎంపీలు కృషి చేయాలని మంత్రి నారా లోకేశ్ కోరారు. ఎంపీల పనితీరుపై కేంద్రం నుంచి వస్తున్న నివేదికలు బాగున్నా పనితీరు ఇంకా మెరుగుపరుచుకోవాలని సూచించారు. పార్టీకి ఎక్కువ



సమయం కేటాయిస్తూనే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. కార్యకర్తలు సంతృప్తి చెందేలా వారి సమస్యలు తెలుసుకోవాలని ఆదేశించారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఎంపీలు కృషి చేయాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు.

# ఓటు హక్కు వజ్రాయుధం నారధముని





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పెదకూరపాడు నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, డీఎమ్ సివిల్ సప్లై బి. నారధముని ఆదివారం అన్నారు . జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పెదకూరపాడు నియోజకవర్గ స్థాయిలో స్థానిక పెదకూరపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవంపై ఐదు మండలాల్లో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం వంటి పలు పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అధికారులు బహుమతులు అందించారు . అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి స్థానిక బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులతో కలసి అధికారులు మానవహారంగా ఏర్పడ్డారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుటామని అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఎన్నారై మాగులూరి భానుప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే అధికారం పౌరులకు ఉందన్నారు . ఐదు మండలాల తహశీల్దార్లు ఎన్ . ధనలక్ష్మి , మీసాల డానియల్, వెంకటనాగరాజు, సి. హెచ్. శ్రీనివాసరావు, టి.ప్రవీణ్ కుమార్ మండల విద్యాశాఖాధికారులు తాడిశెట్టి సత్యనారాయణ, ఏకుల ప్రసాదరావు, పెదకూరపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్.ఎమ్ కాకాని వెంకట రమణ, 75 త్యాళ్లూరు, పెదకూరపాడు అంగన్వాడీ సూపర్వైజర్లు ఇమాంబీ, వి. మాధవి సిబ్బంది ప్రదర్శనలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పోస్టర్స్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అమరావతి అమరలింగేశ్వర స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతుల మీదగా మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటుచేసిన పోస్టర్, బుక్ లెట్స్ ఆదివారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి సత్యనారాయణ, విజయ్ బాబు, పుల్లారావు , వంశీ తదితరులు పాల్గొన్నారు

## సినీ నటుడు మురళీమోహన్ కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే భాష్యం

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** ప్రముఖ సినీ నటులు, వ్యాపారవేత్త, మాజీ పార్లమెంట్ సభ్యులు మాగంటి మురళీమోహన్ ని పద్మశ్రీ (అవార్డు) వరించిన సందర్భంగా వారికి శుభాభినందనలు తెలియజేశారు పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్



## సీఎం సహానిధి చెక్కును అందించిన బ్రహ్మయ్య



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ లక్ష్మీనారాయణ తండ్రి రాజు అను అతనికి మోకాలు ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి 1,40,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సూచనలు మేరకు పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, రామాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మడి సురేంద్ర బాబు చేతుల మీదుగా ఆదివారం తెదేపా పార్టీ కార్యాలయంలో చెక్కు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నరిశెట్టి అప్పారావు, కొండవీటి అప్పారావు పాల్గొన్నారు

## ప్రేమించిన వ్యక్తి భార్యపై దాడి చేయించిన ప్రియురాలు

తాను ప్రేమించిన వ్యక్తి వేరొకరిని వివాహం చేసుకున్నాడనే ఆగ్రహంతో, అతని భార్యను లక్ష్యంగా చేసుకుని ఓ మాజీ ప్రియురాలు దారుణానికి ఒడిగట్టిన ఘటన కర్నూలు నగరంలో సంచలనం రేపింది. ఈ మేరకు కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ వెల్లడించిన వివరాల ప్రకారం.. కర్నూలుకు చెందిన ఒక వైద్యుడు ఆదోనికి చెందిన యువతితో కొంతకాలం ప్రేమ వ్యవహారం కొనసాగించి, ఆ తరువాత విడిపోయారు. అనంతరం ఆ వైద్యుడు మరో మహిళా వైద్యురాలిని వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన భార్య కర్నూలు వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్?గా విధులు నిర్వహిస్తుండగా, ఆయన కర్నూలులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో, తాను ప్రేమించిన వ్యక్తి మరొకరిని పెళ్లి చేసుకోవడాన్ని జీర్ణించుకోలేకపోయిన మాజీ ప్రియురాలు, ఆ దంపతులను విడదీయాలనే దురుద్దేశంతో పథకం పన్నినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో, ఈ నెల 9న విధులను ముగించుకుని మధ్యాహ్నం ఇంటికి వెళుతున్న మహిళా వైద్యురాలిపై నలుగురు వ్యక్తులతో దాడి చేయించినట్లు విచారణలో తేలింది. ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఆమెను ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టి కింద పడేసిన నిందితులు, సహాయం చేస్తున్నట్లు నటిస్తూ ఆటోలో ఎక్కించి ఒక వైరస్ (హెచ్?ఐవీ) ఇంజెక్షన్ ఇచ్చినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ ఘటనపై బాధితురాలి భర్త పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, కర్నూలు 3వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** గుంటూరులో జరిగిన ప్రధాన్ హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్న 75 తాళ్లూరు హై స్కూల్ విద్యార్థులు





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా స్థాయిలో జరిగిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలగా నిలిచి ఆదివారం నరసరావుపేటలోని కలెక్టరేట్ లో జరిగిన బహుమతుల ప్రదాన కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతిక శుక్లా,ఇతర ఉన్నతాధికారులు చేతులు మీదుగా అవార్డులను అందుకున్నారు. పల్నాడు జిల్లా స్థాయిలో జరిగిన డిబేట్ లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన కె.దివ్యశ్రీ,వ్యాస రచనలో ద్వితీయ స్థానం సాధించిన జె.దివ్యశ్రీలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, 75 తాళ్లూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) ఎ.శ్రీనివాసరెడ్డి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. బహుమతులు అందుకున్న విద్యార్థులను వీరికి శిక్షణ ఇచ్చిన సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులను హెచ్.ఎం ఎ.శ్రీనివాస రెడ్డి,చైర్మన్ జీ. హనుమంతరావు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.